# పేదలకు వరం.. 'గృహలక్ష్మి' పథకం..



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

- సొంతింటి కల సాకారమైన వారంతా కేసీఆర్‌కు అండగా నిలవాలి
- నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి ఖమ్మాన్ని సుందరంగా తీర్చిదిద్దాం
- 'గృహలక్ష్మి' మంజూరు పత్రాల పంపిణీలో మంత్రి అజయ్‌కుమార్
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఖమ్మం, అక్టోబర్ 5: నిరుపేదలందరికీ గృహలక్ష్మి పథకం వరంలాంటిదని రాష్ట రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. సొంతింటి కల సాకారమైన వారంతా సీఎం కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలో గురువారం పర్యటించిన ఆయన.. తొలుత భక్తరామదాసు కళాక్షేత్రంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకే సీఎం కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్లు, గృహలక్ష్మి వంటి పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పథకాలు కొనసాగాలన్నా, మరింత మందికి అందాలన్నా మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని కోరారు. అలాగే, సీఎం కేసీఆర్‌కు హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. ఖమ్మంలో తనకు అత్యధిక మెజార్టీ అందించాలని కోరారు.

**ఖమ్మాన్ని సుందరంగా తీర్చిదిద్దాం**

నిజాయితీ, నిబద్ధతతో పనిచేసి ఖమ్మాన్ని సుందరంగా తీర్చిదిద్దామని మంత్రి అజయ్ పేర్కొన్నారు. నగరంలో గురువారం పర్యటించిన ఆయన.. 10, 26, 37, 39, 40, 42, 45వ డివిజన్లలో రూ.2.10 కొట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు ఆదర్శ్ సురభి, కూరాకుల నాగభూషణం, పునుకొల్లు నీరజ, ఫాతిమా, బచ్చు విజయ్‌కుమార్, దోరేపల్లి శ్వేత, కర్నాటి కృష్ణ, దాదే అమృతమ్మ సతీశ్, మడూరి ప్రసాద్, పాకాలపాటి విజయనిర్మల శేషగిరిరావు, పగడాల నాగరాజు, కన్నం లక్ష్మీప్రసన్న, పునుకొల్లు రాంబ్రహ్మాం, గౌతం బాబా, కొండల్, అసిఫ్, మల్లీశ్వరి, పగడాల శ్రీవిద్య, శీలంశెట్టి రమా వీరభద్రం, మాడురి ప్రసాద్, బుర్రి వెంకట్‌కుమార్, మాటేటి అరుణ, పసుమర్తి రామ్మోహన్, బుడిగం శ్రీను, తోట రామారావు, మాటేటి నాగేశ్వర రావు, పొన్నం వెంకటేశ్వర్లు, బుర్రి వినయ్‌కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి లబ్ధిదారులతో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

# గిరిజన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- సీఎం కేసీఆర్ సారథ్యంలోనే ఏజెన్సీ అభివృద్ధి
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు
- కరకగూడెం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



లక్ష్మీపురంలో బీటీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న విప్ రేగా

కరకగూడెం, అక్టోబర్ 5 : ఏజెన్సీ గిరిజన గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. గురువారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. కొత్తగూడెం నుంచి కోరంవారిగుంపు మధ్యలో గల ఒర్రెపై రూ. 25లక్షల వ్యయంతో వంతెన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతారం పంచాయతీలోని అల్లేరుగూడెం నుండిచి బర్లగూడెం వరకు బీటీ రహదారి నిర్మాణానికి రూ. 2.26 కోట్లతో చేపట్టిన పనులకు భూమి పూజ చేశారు. భట్టుపల్లి పంచాయతీ లక్ష్మీపురంలో ఆర్అండ్‌బీ రహదారి నుంచి వడ్డేరుగుంపు, బురదారం రహదారి వరకు రూ.2.50 కోట్లతో నిర్మాణం చేపట్టనున్న రహదారికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఏజెన్సీ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. నియోజకవర్గానికి వేలకోట్ల నిధులు కేటాయించి గ్రామాల రూపురేఖలు మారుస్తున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అర్హులందరికీ అందజేస్తున్నట్లు తెలిపారు. దళిత బంధు, బీసీబంధు, మైనార్టీ వంటి పథకాలతో పేదల కుటుంబాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. అన్నివర్గాల శ్రేయస్సుకు పాటు పడే సీఎం కేసీఆర్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రేగా కాళీక, ఎంపీటీసీ మునీంద్ర, సర్పంచ్ ఇర్ప విజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రావుల సోమయ్య, పంచాయతీ రాజ్ డీఈ సైదుల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మరోసారి ఆదరించండి..
# మరింత అభివృద్ధి చేస్తా

అన్నివర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

మూడో సారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ కావడం ఖాయం

ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



ములకలపల్లి మండలం జిన్నెలగూడెం సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మెచ్చా

ములకలపల్లి , అక్టోబర్ 5 : మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, ప్రజల ఆశ్వీర్వాదంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ మూడోసారి కావడం ఖాయమని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. రాచన్నగూడెంలో రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. జిన్నెలగూడెంలో రూ.1.12కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు పనులకు శంకుస్థాపన, రూ.5కోట్లతో నిర్మించనున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు భూమిపూజ, రేగులకుంటలో రూ.1.68కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, చాటిగూడెం-రింగిరెడ్డిపల్లి వరకు రూ.1.60కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డుకు శంకుస్థాపన, రూ.4.50కోట్లతో నిర్మించనున్న హైలెవల్ వంతెన పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మంగపేట వద్ద రూ.2కోట్లతో నిర్మించనున్న బీటీరోడ్డు, కొమ్ముగూడెంలో రూ.1.12కోట్లతో బీటీరోడ్డు, కుమ్మరిపాడులో రూ.4.63కోట్లతో హైలెవల్ వంతెన నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అలాగే పూసుగూడెం సర్పంచ్ విజయను శాలువాతో ఘనంగా సన్మానించారు. నూతన పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ములకలపల్లి రైతువేదికలో కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. బతుకమ్మ చీరెలను, క్రీడకారులకు స్పోర్ట్స్ కిట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఇప్పటి వరకు మండలానికి రూ.11కోట్లు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశామన్నారు. అన్నివర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమన్నారు. ములకలపల్లి మండలం అభివృద్ధికి కేరాఫ్‌గా మారిందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు మెరంపూడి అప్పారావు, పైడి వెంకటేశ్వరరావు, మట్ల నాగమణి, సున్నం నాగమణి, తులసీ, మెహ్రా, విజయ, కారం సుధీర్, వాడే నాగరాజు, బైటి రాజేశ్, కీసరి శ్రీను, గడ్డం భవాని, కుంజా నాగమణి, సున్నం సుశీల, పామర్తి వెంకటేశ్వర్లు, పుష్పాల చందర్‌రావు, నందమూరి సురేశ్, పాలకుర్తి ప్రసాద్, దుర్గా ప్రసాద్ , రాజారావు, బిక్కుమల్ల సుధాకర్, తాటి ప్రవీణ్, గంట్రూ క్రిష్ణయాదవ్, పుష్పాల సాయి, పామర్తి గోపి, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించండి

- విడతల వారీగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు
- తిరుమలాయపాలెం పర్యటనలో ఎమ్మెల్యే కందాళ
- బతుకమ్మ చీరెలు, క్రీడా వస్తువుల పంపిణీ



తిరుమలాయపాలెం: చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందాళ

తిరుమలాయపాలెం, అక్టోబర్ 5: అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకూ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌ది మాత్రమేనని స్పష్టం చేశారు. విడతల వారీగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో గురువారం పర్యటించిన ఆయన.. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళలకు బతకమ్మ చీరెలు పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం, ఇస్లావత్ తండా, కొక్కిరేణి గ్రామాల నిరుపేదలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు. మండలంలోని 30 గ్రామాల యువకులకు క్రీడ వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి 4,000 ఇళ్లు మంజూరైనట్లు చెప్పారు. మరో 5,000 ఇళ్లు మంజూరు చేసేందుకు కృషిచేస్తామని అన్నారు. మరో రెండు మూడు రోజుల్లో మరికొంతమందికి బీసీ రుణాల చెక్కులను అందజేస్తామని, మండలంలో దళితబంధు కింద ఎక్కువ యూనిట్ల మంజూరయ్యేలా కృషిచేస్తామని వివరించారు. అనంతరం రావిచెట్టుతండ - పురుషోత్తమయిగూడెం మధ్య రూ.1.57 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు, మేడిదపల్లిలో రూ.7.12 కోట్లతో చేపట్టిన బీటీ రోడ్డు, అంతర్గత రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. హస్నాబాద్ - బందపల్లి మధ్య రూ.4.5 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు, బీరోలులో రూ.44 లక్షలతో చేపట్టిన అంతర్గత రోడ్లు, దమ్మాయిగూడెంలో రూ.1.20 లక్షల చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాన చేశారు. మండలంలోని జల్లేపల్లి, బచ్చోడులో అంబేద్కర్ విగ్రహాల ప్రతిష్ఠకు, పడమటితండాలో ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి ఆర్థిక సాయం అందజేశారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు బోడా మంగీలాల్, బాషబోయిన వీరన్న, దేవరం దేవేందర్‌రెడ్డి, చావా వేణు, చామకూరి రాజు, కొండబాల వెంకటేశ్వర్లు, బాషబోయిన శైలజ, మట్ట కరుణశ్రీ, బండ్ల విజయ, వంచర్ల అలివేలమ్మ, ఆలిస్యం నాగేశ్వరావు చుంచు శ్రీనివాసరావు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు సీఎం కేసీఆర్ కానుక

- 'బతుకమ్మ' సారెగా చీరెల పంపిణీ
- మహిళలు సంబురంగా పండుగ జరుపుకోవాలన్నదే కేసీఆర్ ధ్యేయం
- ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు



చీరెలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వనమా

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 4 : రాష్ట్రంలోని ఆడబిడ్డలందరూ సంతోషంగా ఉండాలని, ప్రతీ ఏడా దిదసరా కానుకగా అందించే బతుకమ్మ చీరెలను కులమతాలకు అతీతంగా సీఎం కేసీఆర్ అందిస్తున్నారని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నా రు. గురువారం కొత్తగూడెం క్లబ్‌లో ఆయన మహిళలకు బతుకమ్మ చీరెలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణలో సంబురంగా జరుపుకునే బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలను దీవించి వారు పండుగను ఆనందం గా జరుపుకోవాలనే లక్ష్యంతో చీరెలను అందించే కార్యక్రమానికి సీఎం కేసీఆర్ శ్రీకారం చుట్టారన్నా రు. అన్ని మతాలను, కులాలను సమానంగా చూస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. రంజాన్‌కు ముస్లింలకు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులకు దుస్తులు అందించి మానవత్వమున్న ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలిపారు. ప్రతి మహిళలకు చీరెను అందిస్తామని, వార్డు పరిధిలోని రేషన్‌డీలర్ల వద్ద ప్రత్యేకంగా మున్సిపల్ సిబ్బందిని ఏర్పాటు చేశామని తెలిపారు. రేషన్‌కార్డు తీసుకొని వెళ్లి బతుకమ్మ చీరెను తీసుకోవచ్చున్నారు. అంతకుముందు బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ, డప్పులతో ఎమ్మెల్యే వనమాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు, మున్సిపల్, రెవిన్యూ సిబ్బంది, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.